ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-11-2025,శనివారం






# నితీశ్‌తో చిరాగ్ భేటి.. ప్రభుత్వ ఏర్పాటుపై కసరత్తు



**బీహార్, నవంబర్15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయేకూటమి ఘనవిజయాన్ని సాధించింది. ఈగెలుపులో లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వన్ అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో 29 స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ 19 స్థానాల్లో గెలిచింది. అయితే శనివారం సీఎం నితీశ్ కుమార్ ఇంటికి చిరాగ్ పాశ్వన్ వెళ్లారు. ఆయనతో చర్చలు జరిపిన అనంతరం చిరాగ్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించామని పేర్కొన్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో తనపని అయిపోయిందని అందరూ అనుకున్నారని. కానీ ఈసారి వచ్చిన విజయం తనకు ఎంతో విలువైనదని తెలిపారు. 2005లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేసి 29 స్థానాల్లో విజయం సాధించిందని, ఆ తర్వాత ఇవే తమకు అత్యుత్తమ ఫలితాలు అని అన్నారు. తమ కూటమిలో ఎల్‌జేపీ, జేడీయూ పాత్రపై ఎన్నికల సమయంలో ఎన్నోఅసత్య ప్రచారాలు చేశారని గుర్తుచేశారు. అయినప్పటికీ తాముకలిసికట్టుగా ముందుకు సాగామని అన్నారు. విబేధాలు సృష్టించే ప్రయత్నం చేశారని 2025లో మాపై నమ్మకం ఉంచి ఎన్డీయే మాకు ఐదు ఎంపీ స్థానాలు కేటాయిస్తే విజయం సాధించామని, ఒక్క ఎమ్మెల్యే లేని మాకు 29 స్థానాలు కేటాయిస్తే 19 గెలుచుకున్నామని అన్నారు. గెలవలేని స్థానాలను తమకు కావాలనే ఇచ్చారని జేడీయూపై విమర్శలు చేశారని, తద్వారా తమ మధ్య విబేధాలు సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు. కానీ ఈ ఫలితాలు ఆ ఆరోపణలను తిప్పికొట్టాయని అన్నారు. ఆర్జేడీ క్రమంగా తన ప్రాబల్యాన్ని కోల్పోతోందని చిరాగ్ పాశ్వాన్ అన్నారు. 90లలో నడిచిన జంగిల్ రాజ్‌ను ప్రజలు మరోసారి తిప్పికొట్టారని అన్నారు.

# పరకామణి కేసు రాజీలో సూత్రధారులెవరు?

**తిరుమల, నవంబర్15:** శ్రీవారి భక్తులు సమర్పించే కానుకల లెక్కింపు కేంద్రం పరకామణి భవనంలో 2023 ఏప్రిల్‌లో జరిగిన విదేశీ కరెన్సీ చోరీ కేసులో తదనంతరం పరిణామాలపై విచారణ చేపట్టిన సీఐడీ అధికారులు అసలు సూత్రధారులెవరనేది గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ కేసులో కుట్రదారులు ఎవరనేది దాదాపుగా సీఐడీ నిగ్గుతేల్చేసింది. సిఐడి విచారణ:కీలక వ్యక్తులపై దృష్టి గత వారం రోజులుగా తిరుపతి పద్మావతి విశ్రాంతి గృహంలో సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలోని బృందం విచారణ కొనసాగించింది. అనుమానాస్పదంగా మృతి చెందిన మాజీ ఏవీఎస్ సతీశ్ కుమార్, మరో ఇద్దరు సీఐలు, ఇద్దరువిజిఓలు, ఓఎస్సై, పరకామణిడిప్యూటీఈఓ, సూపరింటెండెంట్, ఆరోజు విధుల్లో ఉన్న ఉద్యోగులను విచారించి ఆధారాలు రాబట్టారు. తాజాగా, శుక్రవారం సీఐ జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, మాజీ విజిఓ బాలిరెడ్డి, ఎస్ఐని అన్ని కోణాల్లో విచారణ చేశారు. గత బోర్డులోని పెద్దలు, టీటీడీఅధికారి ఆదేశాలతోనే ఇలాచేయాల్సి వచ్చిందనిక్లైమాక్స్ వెల్లడైందనేదిసమాచారం. తదుపరి విచారణ, హైకోర్టు నిర్ణయంపై ఆసక్తి విచారణ పరిధి: దొంగిలించిన నిందితుడు రవికుమార్ నుంచి రూ.14 కోట్ల విలువైన ఆస్తులను టీటీడీకి విరాళంగా ఇప్పించాలని ఎందుకు అనుకున్నారు? ఎవరు ఆదేశించారనేది ఇప్పుడు కీలకంగా విచారణలో ఉంది. కీలక వ్యక్తులు:తదుపరి విచారణ కోసం గత టీటీడీ మాజీ సీవీఎస్ఓ నరసింహ కిశోర్, టీటీడీ మాజీ అధికారిణి, మాజీ ఛైర్మన్‌ను కూడా విచారణ చేయించేందుకు సీఐడీ రంగం సిద్ధం చేసుకుంటోంది. న్యాయపరమైనపరిణామాలు:ఈకేసుకుసంబంధించి దాఖలైన పిల్, పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి బెంచ్ విచారణ చేయనుండటంతో, జరగబోయే పరిణామాలు ఎలా ఉంటాయనేది సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. చోరీపై చట్టపరమైన దర్యాప్తు సరిగా జరిగిందా లేదా అనే విషయంపై హైకోర్టు నిర్ణయం తీసుకోనుంది.

# రేమాండ్ ప్రాజెక్టులకు వర్చువల్‌గా సీఎం చంద్రబాబు శంకుస్థాపన





**వైజాగ్, నవంబర్15:** విశాఖపట్నం వేదికగా జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు రాష్ట్ర అభివృద్ధికి మరొకసారి కీలకవేదికగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు శనివారం ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ రేమాండ్ గ్రూప్ చేపట్టనున్న మూడు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రేమాండ్ గ్రూప్.. రాప్తాడులో రూ.497 కోట్లతో సిల్వర్ స్పార్క్ అప్పారెల్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ ప్లాంట్, టెకులోదు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. ఈ సదస్సులో భాగంగా సీఎం చంద్రబాబు పలు దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు.



## జగన్‌కు చెందిన ఆస్తులపై స్టే కొనసాగాలి

**విజయవాడ, నవంబర్15:** జగన్ అక్రమాస్తుల కేసు విచారణలో భాగంగా స్తంభింపజేసిన జగతి పబ్లికేషన్స్ మరియు ఇందిరా టెలివిజన్ కరెంట్ ఖాతాల కోసం హామీగా ఇవ్వబడిన ఆస్తులను విడుదల చేయరాదని సీబీఐ హైకోర్టుకు నివేదించింది. కేసు తీర్పు వచ్చిన తర్వాత అంకెలు లేదా ఇతర చిన్నపాటి సాంకేతిక లోపాలు ఉంటే తప్ప ఉత్తర్వుల్లో మార్పులకు అవకాశం ఉండదని పేర్కొంది. 2021లో ఈ విషయంపై ఇప్పటికే తుది ఆదేశాలు ఇచ్చినందున, వాటిపై ఇప్పుడు వేసిన మధ్యంతర పిటిషన్ విచారణకు అర్హం కాదని కోర్టును కోరింది. ఆర్థిక నేరాలకు సంబంధించిన ఆస్తుల జప్తుపై సుప్రీంకోర్టు తీర్పులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీబీఐ ప్రస్తావించింది. 2012లో హామీగా సమర్పించిన ఆస్తుల విడుదలకు పిటిషన్‌లు కరెంట్ ఖాతాల నిర్వహణకు 2012లో కోర్టు సూచనల మేరకు హామీగా సమర్పించిన మూడు స్థిరాస్తులను విడుదల చేయాలంటూ జగతి పబ్లికేషన్స్, జనని ఇన్‌ఫ్రా మరియు ఇందిరా టెలివిజన్ పిటిషన్‌లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌లపై జస్టిస్ జె. శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. సీబీఐ ప్రత్యేక న్యాయవాది వాదనలు సీబీఐ తరఫునన్యాయవాది శ్రీనివాస్‌క పాటియా మాట్లాడుతూ, విచారణ లోభాగంగా జగతికి చెందిన సుమారురూ.46.82లక్షలు ఉన్నకరెంట్ ఖాతాలను స్తంభింపజేసినట్లు తెలిపారు. మీడియా కార్యకలాపాలు, సిబ్బంది జీతాలు ఇబ్బందికి గురికాకుండా >>2

# మోడీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి రుజువు:పవన్ కల్యాణ్



**న్యూఢిల్లీ, నవంబర్ 15:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోసారి రుజువు అయిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టంచేశారు. బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు. శుక్రవారం నాడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. ఈనేపథ్యంలో అమరావతిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయ కత్వంలోనే దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. ఈ విషయం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయంతో మరోసారి స్పష్టమైందని తెలిపారు. ఆ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సాధించిన స్థానాలు మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి తార్కాణాలని అభివర్ణించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోడీకి పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. అభివృద్ధి సంక్షేమాలే మోడీని గెలిపించాయి బిహార్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నితీశ్కుమార్పట్ల ఆ రాష్ట్ర ప్రజలకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆ రాష్ట్రంలో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకు వెళ్లారని చెప్పారు. బిహార్లో ఈ విజయానికి కారకులైన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, బిహార్ సీఎం నితీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్యాదవ్కు డిప్యూటీ సీఎం పవన్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు.

# ఐబొమ్మ నిర్వాహకుడు రవి అరెస్ట్..




**హైదరాబాద్, నవంబర్01:** ప్రముఖ పైరసీవెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడిగా ఆరోపణలుఎదుర్కొంటున్న ఇమ్మడి రవిని సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కూకట్‌పల్లి ప్రాంతంలోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఆయనను అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. నవంబర్ 14న ఫ్రాన్స్ నుండి హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన వెంటనే ఈ చర్య తీసుకున్నారు. కరేబియన్ దీవుల్లో నివసిస్తూ అక్కడి నుంచే ఐబొమ్మవెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నాడని విచారణలో తెలిసింది. ఈ సైట్ ద్వారా కొత్త సినిమాలను పైరసీరూపంలో విడుదలచేయడంతో సినీపరిశ్రమకు భారీనష్టం జరుగుతోందని నిర్మాతలు పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ సవాల్ గతంలో దమ్ముంటే పట్టుకోండి"అంటూ సవాల్ కూడా చేశాడని సమాచారం. భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నాడని విచారణలో వెల్లడైంది. అతని ఖాతాల్లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేయగా, సర్వర్లలో ఉన్న మూవీ ఫైళ్లను కూడా అధికారులు పరిశీలించారు. థియేటర్లలో లేదా ఓటీటీలో సినిమా విడుదలైన కొద్ది గంటల్లోనే ఐబొమ్మలో అందుబాటులోకి వస్తుండటంతో నిర్మాతలకు భారీనష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. ఇమ్మడి రవిని సోమవారంమీడియాముందుకు తీసుకువచ్చి మరిన్ని వివరాలు వెల్లడించనున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టుతో ఐబొమ్మ వెబ్‌సైట్ భవితవ్యం ఏంటన్నది విచారణ తరువాత స్పష్టమవుతుంది. వెబ్‌సైట్‌పూర్తిగామూసివేయబడిందా లేదా తాత్కాలికంగా నిలిపివేసారా అన్న అంశంపై అధికారిక సమాచారం రావాల్సి ఉంది.

# లొంగిపోయిన మావోయిస్టుల కీలక నేత ఆజాద్?



**హైదరాబాద్, నవంబర్15:** తెలంగాణలో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం ఏరియా కమిటీ కార్యదర్శిగా పనిచేస్తూ కీలకపాత్ర పోషించిన ఆజాద్ అలియాస్ సాంబయ్య పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. ఆయన వెంట మరికొంతమంది కేడర్ కూడా ఆయుధాలు వదిలి, జనజీవన స్రవంతిలో కలిసినట్లు తెలుస్తోంది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టులకు ఓ పిలుపునిచ్చారు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పౌర సమాజంలో కలిసిపోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే ఆజాద్ లొంగుబాటు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన సాంబయ్య, 1995లో అజ్ఞాతంలోకి వెళ్లారు. గతంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. ఆయన తలపై ప్రభుత్వం రూ.20 లక్షల రివార్డును ప్రకటించింది. ఆజాద్ లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

# హైకోర్టు వెబ్‌సైట్‌పై భారీ హ్యాకింగ్



**హైదరాబాద్, నవంబర్15:** తెలంగాణ హైకోరుఅధికారిక వెబ్‌సైట్ హ్యాకింగ్ సంచలనం సృష్టించింది. సైట్‌లో ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేయడానికి ప్రయత్నించినప్పుడు వ్యవస్థ పనిచేయక పోవడం తో సమస్య బయటపడింది. అంతేకాక, హైకోర్టు వెబ్‌పేజీలో అకస్మాత్తుగా ఒకబెట్టింగ్ సైట్ కనిపిం చడంతో అధికారులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషయాన్ని గుర్తించిన వెంటనే రిజిస్ట్రార్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందించారు. ఫిర్యాదు ఆధారంగా సైబర్ క్రైమ్ విభాగం కేసు నమోదు చేసి హ్యాకింగ్ వెనుక ఉన్న వ్యక్తులు లేదా గుంపులను గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించింది.



## తగ్గిన బంగారం, వెండి ధరలు

**న్యూఢిల్లీ, నవంబర్15:** బంగారంధరలు వరుసగా రెండోరోజు కూడా భారీగా పడిపోయాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్ తాజారేట్లప్రకారం, 24క్యారెట్ల 10గ్రాముల బంగారం ధరఒక్కరోజులోనే రూ.1,960 తగ్గి రూ.1,25,080 కి పడిపోయింది. రెండురోజుల్లోమొత్తంరూ.3,540 తగ్గడం పెట్టుబడిదారులను ఆశ్చర్యంలో ముంచింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,800 క్షీణించి ప్రస్తుతం రూ.1,14,650గా ఉంది. వెండి ధరల్లో కూడా భారీ తగ్గుదల నమోదైంది. కేజీ వెండి ధర రూ.8,100తగ్గిరూ.1,75,000కుచేరింది. ఆంధ్రప్రదేశ్-తెలంగాణలో ఎక్కువగా ఇదే రేట్లు అమల్లో ఉన్నాయి.

# పోలీస్ స్టేషన్ పేలుడు వెనుక ఉగ్ర కుట్ర?



**జమ్మూకశ్మీర్, నవంబర్15:** జమ్మూకశ్మీర్ లోని నౌగామ్ పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడుకు జైషే మహ్మద్‌కు అనుబంధంగా ఉన్న అనే ఉగ్రవాద గ్రూప్ బాధ్యత వహిస్తున్నట్టు ప్రకటించినట్లు సమాచారం. ఈ ప్రకటనతో పేలుడు వెనుక ఉగ్రవాద కుట్ర ఉండొచ్చన్న అనుమానాలు అధికారులు పరిశీలిస్తున్నారు. ఇక ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బ్లాస్ట్ దర్యాప్తు కొనసాగుతున్న సమయంలోనే ఈ కొత్త ఘటన చోటుచేసుకోవడం పోలీసులను మరింత అప్రమత్తం చేసింది. ఇప్పటికైతే రి రీ పోలీసులు అన్ని కోణాల్లో విచారణ ప్రారంభించగా, ఉగ్రదాడి అవకాశాన్ని కూడా తోసిపుచ్చకుండా ఆ దిశలో విచారణ కొనసాగిస్తున్నారు.

# హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు తీవ్ర హెచ్చరిక



**హైదరాబాద్, నవంబర్15:** హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు కఠినసూచనలు జారీచేసింది. మీవద్ద ఉన్న అధికారాన్ని వినియోగించడం మంచిదేకానీ, దాన్ని శాసనసమ్మతంగా, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉపయోగించాలని న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్ సేన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రోజూ హైడ్రాపై వందలాది పిటిషన్లు వస్తుండటంతోనే కమిషనర్‌ను వ్యక్తిగతంగా విచారణకు పిలవాల్సి వచ్చిందని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టు వ్యాఖ్యలు ఖానామెట్ గ్రామంలోని తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ పనుల్లో కోర్టు ఇచ్చిన యథాతథ స్థితి ఆదేశాలు ఉల్లంఘించారనే ఆరోపణలపై విచారణ జరుగుతూ, న్యాయమూరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. నోటీసులు ఇవ్వకుండా నిర్మాణాలను కూల్చడం, ప్రజల ఆస్తులను నష్టం కలిగించడం చట్టవిరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. చిన్న గజాల ప్లాట్లు కొనుగోలు చేసిన సాధారణ ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టడం సమంజసం కాదని ప్రశ్నించింది. ఎఫ్టీఎల్ పరిధిలో కూడా సక్రమమైన పట్టా భూములు ఉండొచ్చన్న మరో బెంచ్ తీర్పును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. అధికారమే అంతిమంకాదు..పద్ధతి, చట్టం, విధానం కీలకం"అని కోర్టుహైడ్రాకు హెచ్చరిక జారీచేసింది. భవిష్యత్‌లో మళ్లీ కోర్టుకు హాజరయ్యే పరిస్థితిరానీయకుండా వ్యవహరించాలని కమిషనర్‌కు సూచించింది. >>2

## హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు తీవ్ర హెచ్చరిక

>> పిటిషనర్ల వాదనలు పిటిషనర్ తరఫు న్యాయవాదులు మాట్లాడుతూ ఏప్రిల్‌లోనే కోర్టు ఆదేశాలు ఇచ్చినా పనులు ఆగలేదని నోటీసులు ఇవ్వకుండా చెరువు పనులు చేపట్టడంతో భూములు ముంపునకు గురయ్యాయని పట్టా భూమి కాదా అని తేల్చే అధికారం హైడ్రాకు లేదని–వాదనలు వినిపించారు.కమిషనర్ వివరణ విచారణలో కమిషనర్ రంగనాథ్ స్పందిస్తూ కోర్టు ఆదేశాలను ఉల్లంఘించే ఉద్దేశ్యం లేదని స్టే వచ్చిన వెంటనే కార్యకలాపాలను నిలిపివేసామని తమ్మిడికుంట ప్రాంతంలో పేరుకుపోయిన మెడికల్ వ్యర్థాలను తొలగించామనిఆ ప్రాంతం డంప్‌యార్డ్‌లా మారిపోయి ప్రజారోగ్యంపై ప్రమాదం నెలకొన్నందున చర్యలు తీసుకున్నామని తెలిపారు.ప్రభుత్వ తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ఇమ్రాన్‌ఖాన్ మాట్లాడుతూ హైడ్రాచర్యలు చట్టప్రకారమే జరిగాయని కోర్టుకుతెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయమూర్తి కేసు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేశారు.

## జగన్‌కు చెందిన ఆస్తులపై స్టే కొనసాగాలి

>> ఉండేందుకు కోర్టు షరతులతో ఖాతాల నిర్వహణకు అనుమతి ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ ప్రక్రియలో భాగంగా రూ.23.42 లక్షల బ్యాంకు గ్యారంటీ,అలాగే రేవన్ ఇన్‌ఫ్రా తరఫున బెంగళూరు సమీపంలోని నల్లూరు వద్ద రూ.6.30 కోట్ల విలువైన మూడు స్థిరాస్తులు హామీగా ఇచ్చినట్లు వివరించారు.సీబీఐ వాదన ప్రకారం,ప్రధాన కేసు తుది నిర్ణయం వెలువడేవరకు ఈ హామీలు కొనసాగాలి.రేవన్ ఇన్‌ఫ్రాకు చెందిన ఆస్తులను మొదట ఈడీ జప్తు చేసినప్పటికీ,ట్రైబ్యునల్ ఆ నిర్ణయాన్ని రద్దు చేయడంతో,ఈడీ హైకోర్టును ఆశ్రయించిందని పేర్కొన్నారు.ప్రధాన పిటిషన్ ఇంకా పెండింగ్‌లో ఉందని,అందువల్ల హామీ ఆస్తులపై వెంటనే నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని వాదించారు.సండూర్ నుంచి క్లాసిక్ రియాల్టీకి,అక్కడి నుంచి రేవన్ ఇన్‌ఫ్రాకు నిధుల మళ్లింపు జరిగిందని,అది అక్రమ డబ్బు ప్రవాహం అని పేర్కొన్నారు.జగతి,జనని,ఇందిరా టెలివిజన్‌లతో పాటు రేవన్ ఇన్‌ఫ్రా కూడా జగన్‌తో అనుబంధ సంస్థలేనని పేర్కొంటూ,పిటిషన్లను కొట్టివేయాలని కోరారు. పిటిషనర్ల వాదనలు పిటిషనర్ల తరఫు న్యాయవాది జీ.అశోక్ రెడ్డి మాట్లాడుతూ, రేవన్ ఇన్‌ఫ్రాకు జగతి, జనని, ఇందిరా టీవీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఈడీ ట్రైబ్యునల్ కూడా నిర్ధారించిందని గుర్తు చేశారు. రేవన్ ఇన్‌ఫ్రా కేవలం హామీగా మాత్రమే ఆస్తులను సమర్పించిందని, ఇప్పుడు ఆ హామీ నుంచి వైదొలగుతున్న నేపథ్యంలో బ్యాంకు గ్యారంటీ లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో కొత్త హామీ ఇస్తామని తెలిపారు.అంతేకాక,కరెంట్ ఖాతాల నిర్వహణకు అనుమతిస్తూ కోర్టు అప్పట్లో ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వుల్లో"ఆచరణలో ఇబ్బందులు ఉంటే సవరణ కోసం కోర్టును ఆశ్రయించవచ్చు"అని చెప్పిన విషయం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. తమ అభ్యర్థన ఇతర కంపెనీ ఆస్తుల విడుదలకే పరిమితమైందని చెప్పారు.ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

# ఓట్ల షేర్ లో ఆర్జేడీదే ఆధిక్యం..ఐన ఓటమి



**బీహార్,నవంబర్15:**బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రీయ జనతా దళ్ ఘనంగా ఓటమి పాలించినప్పటికీ,మొత్తం ఓట్లలో 23 శాతం ఓట్లు ఆ పార్టీకి లభించాయి.ఇది నిశ్చయంగా ప్రత్యేక గుర్తింపును ఇస్తుంది,ఎందుకంటే ఎక్కువ మంది ప్రజలు ఈ పార్టీకి తమ మద్దతు ఇచ్చారు.అయితే, ఎన్నికలఫలితాలు చూపినట్లు,ఈఅధిక ఓట్లు గణనీయమైన సీట్లవిజయం లోకిఅనువదించబడలేదు.ఇది పార్టీ వ్యూహాలు,స్థానిక రాజకీయ పరిస్థితులు,కూటమి ప్రభావాలు మరియు స్థానిక అభ్యర్థుల పట్ల ప్రజల అభిప్రాయాల వల్ల జరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు.ముఖ్యంగా,ఆర్జేడీకి ఎక్కువ ఓట్లు వచ్చినప్పటికీ,వాటి భౌగోళికంగా సమీకరణ సీట్లలో విజయాన్ని సాధించడానికి సరిపోలలేదు.బీజేపీ 20 శాతం ఓట్లు మాత్రమే సాధించగా,జేడీయూ 19.25 శాతం ఓట్లు పొందింది.అంటే,అధిక ఓట్ల శాతం ఉన్నా కూడా,గెలిచిన సీట్లు తక్కువగా ఉన్నాయి.పార్టీ చరిత్రలో అరుదైన ఫలితం ఈ ఎన్నికల్లో ఆర్జేడీకి కేవలం 25సీట్లు స్వంతంగా గెలిచాయి,మొత్తం కూటమి ద్వారా 35 సీట్లను మాత్రమే సాధించింది.ఇది పార్టీ చరిత్రలో రెండోసారి ఇంత తక్కువ సీట్లతో ఫలితాలు రావడం గమనార్హం.ప్రముఖ విశ్లేషకుల అంచనాల ప్రకారం,అధిక ఓట్ల శాతం వచ్చినప్పటికీ,విజయానికి తగిన స్థలిక సమీకరణ మరియు కూటమి వ్యూహాలు సరిగ్గా అమలవ్వడం లేదని ఇది సూచిస్తుంది. స్థానిక ఎన్నికల వ్యూహాలు,అభ్యర్థుల ప్రభావం,మరియు కూటమి సమీకరణలతో సంబంధం ఉన్న కారణాల వల్ల,ఎక్కువ ఓట్లు ఉన్నా సీట్లలో విజయం సాధించడం కష్టంగా మారింది.ఈ ఫలితాల ద్వారా పార్టీకి భవిష్యత్తులో వ్యూహాత్మక మార్పులు,కూటమి సమీకరణ సుదృఢీకరణలు అవసరం అని స్పష్టమవుతుంది.

# ప్రత్యర్థులే సతీష్ కుమార్ ప్రాణాలు తీశారా?



**విజయవాడ,నవంబర్15:**కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటున్నది.వైఎస్ జగన్ హయాంలో పలు రంగాల్లో అవినీతి జరిగినట్లుగా పలు ఆరోపణలు వస్తున్న తరుణంలో చంద్రబాబునాయుడు దీనిపై సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా టీటీడీ పరకామణి కేసులో ఊహించని మలుపు తిరిగింది.టీటీడీ మాజీ విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ మృతి కేసులో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది.సతీష్ కుమార్ ను చంపేసినట్లు ప్రాథమిక నిర్ధారణలోవెల్లడైంది.పరకామణి కేసులో ప్రత్యర్థులే ప్రాణాలు తీశారని సతీష్ కుమార్ సోదరుడు ఫిర్యాదు చేశారు.నిన్న తాడిపత్రి సమీపంలో రైలు పట్టాలపై సతీష్ కుమార్మృత దేహందొరికింది.తలపై దాడి,శరీరంలో ఎముకలు విరిగినట్లు పోస్ట్మార్టం రిపోర్ట్ లో వెల్లడైంది.రైల్లోనే కొట్టి కిందకు తోసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.తోటి ప్రయాణీకులపై పోలీసులుఆరా..సతీష్మృతి పై కేసునమోదు చేసిన గుత్తి రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు.సతీష్ ప్రయాణించిన రైలులో తోటి ప్రయాణికుల పై పోలీసులుఆరాతీశారు.ప్రయాణికుల లిస్టునుపోలీసులుపరిశీలిస్తున్నారు.పరాకాణి చోరీ కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న సతీష్ కుమార్.రెండోసారి సీఐడీ డీజీ ముందు హాజరయ్యేందుకు వెళ్తుండగా ఆయన శవమై తేలారు. ప్రస్తుతం గుంతకల్లు రైలులో సీఐగా ఉన్న సతీష్ కుమార్ గతంలో టీటీడీ ఏవీఎస్ వోగా పనిచేశారు.పరకామణి కేసులో ఈనెల 6న సీఐడీఎదుటవిచారణకుహాజరయ్యారు.2023లో ఈచోరీనిగుర్తించి,ఫిర్యాదు చేసిందిసతీష్కుమారే.

## భార్య కేసు పెట్టిందని భర్త ఆత్మహత్య

**విజయవాడ,నవంబర్15:**భార్య పోలీసులకు ఫిర్యాదు చేసినందుకు కలిగిన మనస్తాపంతో భోలక్‌పూర్ కృష్ణానగర్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన దుర్ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది.కృష్ణానగర్‌లో నివసిస్తున్న 28 ఏళ్ల విశాల్ గౌడ్ టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు.2023 డిసెంబర్‌లో మల్లాపూర్‌కు చెందిన నవ్య (25)తో అతని వివాహం జరిగింది.అయితే కొద్దికాలానికే దంపతుల మధ్య పెను విభేదాలు మొదలయ్యాయి.పెద్దలు పలుమార్లు మాట్లాడించి సర్దుబాటు చేసే ప్రయత్నం చేసినా, ఇద్దరి మధ్య సంబంధాలు మెరుగుపడలేదు.చివరికి నవ్య ఈ సంవత్సరం మార్చిలో పుట్టింటికి వెళ్లి తిరిగి రావలేదు.ఇటీవల నవ్య ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో విశాల్‌పై ఫిర్యాదు చేయడంతో,పోలీసులు అతనికి కౌన్సెలింగ్ ఇచ్చారు.అనంతరం కేసు నమోదు కావడంతో మరోసారి స్టేషన్‌కు రావాలని పోలీసుల నుంచి కాల్ రావడంతో విశాల్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో విశాల్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని తన ప్రాణాలు తీసుకున్నాడు. తలుపు పగులగొట్టి లోపల చూసిన కుటుంబసభ్యులు అతను అప్పటికే మరణించాడని గుర్తించారు. తమ కుమారుడి ఆత్మహత్యకు నవ్య, ఆమె బంధువుల వేధింపులే కారణమని విశాల్ తల్లిదండ్రులు ఆరోపించారు. వారి ఫిర్యాదు ఆధారంగా గాంధీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఈ ఫలితాలు మాకో గుణపాఠం

**బెంగళూరు,నవంబర్15:** బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ అధికారం బీహం అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించింది.ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి మొత్తం 243 అసెంబ్లీ సీట్లలో 202 సీట్లను గెలుచుకుంది.ఇది బీహార్‌లో ఎన్డీఏకి మరో విజయం సాధించినట్టయింది.విపక్షం మహాఘట్‌బంధన్ మాత్రం 34 సీట్లతో ఘోర పరాజయాన్ని చవిచూసింది.తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈ ఫలితాలను ఆసక్తికరంగా పరిశీలించారు.ఆయన బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు అభినందనలు తెలిపే ముందు,ఇండియా కూటమి ఈ ఫలితాలను ఒక పాఠంగా తీసుకోవాలని సూచించారు.స్టాలిన్ అభిప్రాయం స్టాలిన్ ఈ ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ బీహార్ లో విజయం సాధించిన నితీశ్ కుమార్‌కు అభినందనలు.అలాగే గట్టిగా పోరాటం చేసిన తేజస్వీ యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను.ఎన్నికల ఫలితాలు ప్రజల సంక్షేమ పథకాలు,రాజకీయ పొత్తులు, మరియు రాజకీయ సందేశం పై ఆధారపడి ఉంటాయి.ఈ ఫలితాలు ఇండియా కూటమికి పాఠంగా ఉంటాయి.మనం వీటి నుంచి చాలా నేర్చుకోవాలి అని పేర్కొన్నారు. స్టాలిన్ విశ్వాసం వ్యక్తం చేస్తూ ఇండియా కూటమి అనుభవజ్ఞులైన నేతలతో నిండిపోయి ఉంది. వారు తమ వ్యూహాలతో సవాళ్లను అధిగమిస్తారని నేను నమ్ముతున్నాను అని అన్నారు.ఎన్నికల సంఘంపై అభ్యంతరాలు స్టాలిన్



ఎన్నికల సంఘం ఈసీపై కూడా విమర్శలు చేశారు.ఈసీపై వస్తున్న ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేయలేమని నేను అనుకుంటున్నాను. ఈ సంస్థ ప్రతిష్ఠ దిగజారిపోయింది.జాతీయ రాజకీయాల్లో ఇది పెద్ద చర్చను మొదలుపెట్టింది అని ఆయన వ్యాఖ్యానించారు.స్టాలిన్ చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా వివాదాస్పదం అయ్యాయి మరియు రాజకీయ వర్గాలలో వీటిపై వాదనలు మొదలయ్యాయి.

# విశాఖలో గూగుల్ కి పోటీగా భారీ ఏఐ డేటా సెంటర్




**వైజాగ్,నవంబర్15:**ఏపీలోని వైజాగ్ లో గూగుల్ డేటా సెంటర్ రాబోతుందన్న విషయం తెలిసిందే.అయితే ఇప్పుడు అదే బాటలో మరికొన్ని కంపెనీలు కూడా ఏపీకి క్యూ కడుతున్నాయి.గూగుల్ తరహాలో భారీ డేటా సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నాయి.ప్రస్తుతం విశాఖపట్నంలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సులో రిలయన్స్ సంస్థ ఏకంగా ఒక గిగావాట్ ఏఐ డేటా సెంటర్‌ను పెట్టేదిశగా ఒప్పందాలుకు దుర్చుకుంది.ప్రభుత్వంతో పలు ఒప్పందాలు విశాఖపట్నంలో సీఐఐ పార్ట్ నర్ షిప్ సమ్మిట్ జరుగుతోంది.ఇందులో రకరకాల కంపెనీల ప్రతినిధులు ప్రభుత్వంతో పలు ఒప్పందాలు చేసుకుంటున్నారు.ఇందులో భాగంగానే రిలయన్స్ సంస్థ ఏపీలో భారీ ఏఐ డేటా సెంటర్ పెట్టేందుకు ముందుకొచ్చింది. ఏపీలో ఏఐ డేటా సెంటర్ పాటు సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ వంటివి ఏర్పాటుచేస్తామని రిలయన్స్ సంస్థ ప్రకటించింది.ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన భేటీలో ఈ విషయాలు వెల్లడించారు.ఒక గిగావాట్ సామర్థంతో ఏర్పాటయ్యే ఈ డేటా సెంటర్లో అడ్వాన్స్‌డ్ జీపీయూలు,టీపీయూలు,ఏఐ ప్రాసెసర్ లు అమర్చనున్నారు.ప్రస్తుతం గుజరాత్ లో ఉన్న రిలయన్స్ గిగావాట్ఏఐ డేటా సెంటర్ కు అనుబంధంగా దీన్ని నిర్మించనున్నారు.ఈ రెండు డేటా సెంటర్లకై నిలయన్స్ సుమారు రూ.లక్షకోట్ల పెట్టుబడి పెట్టబోతున్నట్టు సమాచారం.యువతకు భారీ ఉపాధి అవకాశాలు భారీ మొత్తంలో పెట్టుబడులు రావడంతో దీనికి అనుగుణంగా ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి.ఏపీ ప్రభుత్వం ఇప్పటివరకు 400లకు పైగా ఎంవోయూలు కుదుర్చుకుంది.సుమారు మూడులక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఏపీకి రానున్నట్టు తెలుస్తోంది.వీటికి బ్రూక్ ఫీల్డ్ ద్వారా సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడి,నీన్యూ ద్వారా రూ.82 వేలకోట్ల పెట్టుబడి,ఎస్ ఏఈఎల్ పరిశ్రమ నుంచి రూ.22వేల కోట్ల పెట్టుబడి,హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ద్వారా రూ.15వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. వీటి ద్వారా సుమారు లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని ఏపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# కళ్లకు గంతలు కట్టి మోసం చేశాడని కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,నవంబర్15:**మాజీ మంత్రి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును మరోసారి తీవ్రంగా టార్గెట్ చేశారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ స్థాయిలో కుట్రలు జరిగాయని,సరైన సందర్భంలో అన్ని విషయాలను బయటపెడతానని ఆమె స్పష్టం చేశారు.మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం కూచన్‌పల్లిలో పాడి రైతులతో జరిగిన సమావేశంలో మాట్లాడిన కవిత,పార్టీ అంతర్గత వ్యవహారాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ కిందిస్థాయిలో పని చేయలేదు"–కవితజూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఊహించిన స్థాయిలో పని చేయలేదని, నిజంగా ప్రజల కోసం కష్టపడి ఉంటే ఫలితాలు పూర్తిగా వేరేలా వచ్చేవని కవిత విమర్శించారు.సోషల్ మీడియాలో మాత్రమే చురుకుగా కనిపించడం తప్ప గ్రౌండ్‌లో పనితీరు చూపలేదని ఆమె అన్నారు.హరీష్ రావు–కేటీఆర్‌లు కృష్ణార్జునుల్లా సోషల్ మీడియా ప్రచారంలో మునిగిపోయారని వ్యాఖ్యానించారు.హరీష్ రావుపై భూమి, రింగ్ రోడ్ మార్పుల ఆరోపణలు రెడ్డిపల్లిలో 400 ఎకరాల ఫార్మ్‌హౌస్ కోసం రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్చించారని హరీష్‌రావుపై కవిత ఆరోపించారు.కేసీఆర్‌కు తెలియకుండా ఈ మార్పులు జరిపారని,ఇవన్నీ వెలుగులోకి వస్తే ఆయన అసలు ఉపేక్షించరని అన్నారు.మాజీ ఎమ్మెల్యే



పద్మా దేవేందర్ రెడ్డి చేసిన అక్రమాలకు హరీష్ రావే అండగా ఉన్నారని కూడా కవిత ఆరోపించారు.హరీష్ రావు కుటుంబం ప్రైవేటుగా పాల వ్యాపారాలు చేస్తూ రైతులను నష్టపరిచారని,టెండర్లేమీ లేకుండానే హాస్టళ్లకు పాలు సరఫరా చేసి లాభాలు ఆర్జించారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన కవిత,కేసీఆర్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని,ఆయన బయటకు వచ్చిన తరువాత రాజకీయ పరిస్థితులు మారిపోతాయని తెలిపారు.కేసీఆర్‌పై అవాస్తవ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని రేవంత్‌కు హితవు పలికారు.మెదక్‌లో బీఆర్ఎస్ తగ్గిపోవడానికి స్థానిక నేతల అంతర్గత విభేదాలే కారణమని కవిత వ్యాఖ్యానించారు.

# రెండో వార్షికోత్సవానికి రేవంత్ సర్కార్ సిద్ధం



**హైదరాబాద్,నవంబర్15:**ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్2025 నిర్వహించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. డిసెంబరు 8న ప్రజా ప్రభుత్వ రెండోవార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలని పేర్కొన్నారు.డిసెంబరు 9 న తెలంగాణ రైజింగ్–2047 పాలసీ డాక్యుమెంట్ను ఆవిష్కరించు కోబోతున్నట్లు తెలిపారు.శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేశారు.ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,స్పెషల్ సిఎస్ జయేష్ రంజన్,డిజిపి శివధర్ రెడ్డి,వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.తెలంగాణ భవిష్యత్కు రోడ్మ్యాప్ రూపొందించుకోబోతున్నామని పేర్కొన్నారు.పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుందని,పాలసీడాక్యుమెంట్తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టతవస్తుందని పేర్కొన్నారు.శాఖలవారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.ఈనెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ గ్లోబల్ సమ్మిట్కు వివిధ దేశాల ప్రతి నిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా.డిసెంబరు 8,9న రెండు రోజులపాటు నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025పై చర్చ.గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు,ఇతర అంశాలపై ఎప్పటికప్పుడు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సమీక్షలు నిర్వహిస్తారన్నారు.

## యూపీలో దారుణం ఒకే ఇంట్లో ఐదు మంది మృతదేహాలు

**ఉత్తరప్రదేశ్,నవంబర్15:**ఉత్తరప్రదేశ్ శ్రావస్తి జిల్లాలో విషాద ఘటన శ్రావస్తి జిల్లా కైలాశ్‌పూర్ గ్రామంలో ఒకేకుటుంబానికి చెందిన ఐదుగురు మృతిచెందడంతో ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది.కొద్ది రోజుల క్రితం ముంబై నుంచి స్వగ్రామానికి చేరుకున్న ఈకుటుంబం శనివారం ఉదయం దారుణ పరిస్థితిలో గుర్తించబడింది.
ఘటన వివరాలు రోజ్అలీ అనే వ్యక్తి తన భార్య షహనాజ్,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడితో కలిసి ముంబైలో జీవనం కొనసాగిస్తున్నాడు.సోదరి వివాహనిమిత్తం ఐదురోజుల క్రితం కుటుంబంతో కలిసి గ్రామానికి వచ్చాడు.అయితే శుక్రవారం ఉదయం 8 గంటలు దాటినా ఇంటితలుపులు



తెరవకపోవడంతోబంధువులు అనుమానం పడ్డారు.పలుమార్లు తలుపులు తట్టినప్పటికీ స్పందన లేకపోవడంతో గ్రామస్థుల సహాయంతో తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లారు.అక్కడ కనిపించిన దృశ్యం అందరిని కలచివేసింది.రోజ్ అలీ భార్య, పిల్లలు రక్తపు మడుగులో పడి ఉండగా,రోజ్అలీ ఉరి వేసుకునికనిపించాడు.వెంటనే పోలీసులకు సమాచారం అందించగా,ఫోరెన్సిక్ బృందం,డాగ్ స్క్వాడ్‌తో కలిసి విచారణ జరిపారు.పోలీసుల ప్రాథమికసమాచారంమొదటి దశ దర్యాప్తులో భార్యాపిల్లలను హతమార్చి అలీఆత్మహత్య చేసుకున్నఅవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పోలీసులువెల్లడించారు.అయితే ఈఘోరానికి నిజమైన కారణం ఏమిటనే దానిపై విచారణ కొనసాగుతోంది.కుటుంబకలహాలేఈఘటనకుదారి తీసిఉండవచ్చని అనుమానిస్తున్నారు.

## ఎగ్ షెల్ పేరెంటింగ్ అంటే ఏమిటి?



**న్యూఢిల్లీ,నవంబర్15:** పిల్లల పెంపకం విషయంలో తల్లిదండ్రులు ఎన్నో విధానాలను అనుసరిస్తుంటారు. వాటిలో పెరుగుతున్న ఒక పద్ధతి ఎగ్ షెల్ పేరెంటింగ్.ఇందులో పిల్లలను బయట ప్రపంచానికి దూరంగాఉంచుతూ,ఎక్కడికీ వెళ్లనివ్వకుండా పూర్తిగా తమ ఆధీనంలోనే ఉంచాలని తల్లిదండ్రులు ప్రయత్నిస్తారు.ఇది పిల్లలభద్రత కోసం చేస్తున్నామనిభావించినా,దీని ప్రభావాలు మాత్రం ప్రతికూలంగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఎగ్ షెల్ పేరెంటింగ్ వల్ల ఏమి జరుగుతుంది?ఇతరులతో కలిసిపోవడంలో ఇబ్బంది పడతారు కొత్త పరిస్థితులను ఎదుర్కోలేరు సమస్యల్ని స్వయంగా పరిష్కరించే నైపుణ్యం అభివృద్ధి చెందదు ఆత్మవిశ్వాసం తగ్గిపోతుంది తల్లిదండ్రులపై అధికంగా ఆధారపడే స్వభావం పెరుగుతుంది పిల్లలుబయటకు వెళ్లిస్నేహితులను చేసుకోవడం ఆటల్లో పాల్గొనడం,చిన్న చిన్న సమస్యలను తమంతటతాము ఎదుర్కోవడం చాలా అవసరం. అవే వారిని బలంగా,ఆత్మవిశ్వాసంతో కూడిన వ్యక్తులుగా తయారు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.నిపుణుల సలహా పిల్లలను పూర్తిగా ఇల్లు పట్టున పెట్టడం కన్నా,వారి వయస్సుకు తగిన స్వేచ్ఛ ఇవ్వాలి.సురక్షితమైన హద్దులతో వారిని బయట ప్రపంచాన్ని అనుభవించనివ్వాలి. ఇది వారి వ్యక్తిత్వ వికాసానికి,భవిష్యత్తులో సవాళ్లను ఎదుర్కొనే శక్తిని పెంచడానికి ఎంతో ఉపయోగపడుతుంది.

## హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేరుతో ఫేక్ అకౌంట్

**హైదరాబాద్,నవంబర్15:**సోషల్ మీడియా ద్వారా కొత్తరకం మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు తమ టార్గెట్లను మోసం చేసే పద్ధతులను ప్రతిరోజూ మారుస్తున్నారు. తాజాగా,హైదరాబాద్ సీపీ సి.వి.ఆనంద్ సజ్జనార్ పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా తెరిచి దుండగులు 20 వేల రూపాయలు దోచుకున్న ఘటన వెలుగుచూసింది.ఈ విషయాన్ని సజ్జనార్ స్వయంగా వెల్లడించి ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు.ఫేక్ నీతీ అకౌంట్‌తో 20వేలు దోచుకున్న సైబర్ నేరగాళ్లు సజ్జనార్ చెప్పారు తన పేరుతో ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్‌లో నుండి ఒకవ్యక్తికి తక్షణ సహాయంకావాలి,డబ్బులు పంపండి అంటూ సందేశం వెళ్లిందని.ఆ సందేశం నిజమని నమ్మిన ఆయన స్నేహితుడు వెంటనే రూ.20,000 పంపి మోసానికి గురయ్యాడని తెలిపారు.అలాంటి మెసేజ్‌లు ఎవరూ నమ్మకూడదని,ముఖ్యంగా డబ్బు అడిగే సందేశాలు వస్తే వెంటనే అప్రమత్తం అవ్వాలని సజ్జనార్ సూచించారు.సజ్జనార్ స్పష్టం చేశారు సమయానికి జాగ్రత్తలు తీసుకుంటేనే సైబర్ మోసాల నుండి తప్పించుకోవచ్చు, మన డబ్బు, మన సమాచారాన్ని మనమే కాపాడుకోవాలన్నారు.



## అత్యవసర సరుకులపై టారిఫ్ లను తొలగించిన ట్రంప్



**వాషింగ్టన్,నవంబర్15:**అమెరికా అధ్యక్షుడు తాను విధించిన కఠిన నిబంధనలు చివరికి ఆదేశానికి ఉరిగా మారాయి.హెచ్1 వీసాలపై కఠిన నిబంధనలు పెట్టి,భారీగా ఉద్యోగులను, విద్యార్థుల రాకను అడ్డుకున్నారు.అయితే ఇటీవలే మాదేశానికి నిపుణుల అవసరం ఉందని చెప్పారు. తమదేశంలో ప్రతిభగల వారు లేరని చెబుతూనే నిపుణుల కొరతను అంగీకరించారు. ఇక సుంకాలపై ఏమాత్రం వెనక్కి తగ్గని ట్రంప్ ట్రేడ్‌వార్ కు దిగారు.పలు దేశాలతో విభేదాలను సృష్టించుకున్నారు.దీంతో అమెరికాలో వస్తువుల కొరతల ఏర్పడి,ధరలు అమాంతంగా పెరిగిపోయాయి.ఇది ఆ ప్రజలకు మోయలేని భారంగా మారింది.ఈ ప్రభావం ఇటీవల జరిగిన మేయర్ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ట్రంప్ పార్టీ ఎన్నికల్లో ఓటమిని చూడాల్సి వచ్చింది.దీంతో ట్రంప్‌సుంకాలపై యూటర్న్‌తీసుకున్నారు.ఎందుకంటే ధరలపై పెరుగుదలపై అమెరికా అంతటా తీవ్రవ్యతిరేకత వ్యక్తంఅవుతోంది.ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఈవిషయం స్పష్టంగా కనబడింది.దీంతో అమెరికా అధ్యక్షుడుట్రంప్ సుంకాలవిషయంలో రాజీకివచ్చారు.అత్యవసర వస్తువులపై టారిఫ్ లను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. కాఫీ,టీ,పళ్లు,రసాలు,కోకో, సుగంధ ద్రవ్యాలు, కొబ్బరికాయలు,పైనాపిల్స్,నట్స్,ఎరువులు, గొడ్డు మాంసం, అవకాడోలు, టమోటాలు, నారింజలు,అరటిపండ్లు వంటివాటిపైసుంకాలను తీసేశారు.ఈరోజు నుంచే ఇవిఅమల్లోకివస్తాయని ట్రంప్ పేర్కొన్నారు.ధరల పెరుగుదలపై ప్రజల ఆందోళన ఇటీవల ఆఫ్‌ఇయర్ ఎన్నికలలో ఓటర్లు ఆర్థికవ్యవస్థను తమప్రధాన ఆందోళనగా చెప్పారు.దీని కారణంగానే రిపబ్లికన్లకు ఓటు వేయలేదు.వర్జీనియా,న్యూజెర్సీలలో ముఖ్యంగా అధికార పార్టీ ఓటమికి కారణమైంది.వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గించడానికి ఈక్వెడార్,గ్వాటెమాల,ఎల్‌సాల్వడార్,అర్జెంటీనాతో కొత్త ఫ్రేమ్ వర్క్ ఒప్పందాలను ప్రకటించిన తర్వాత ట్రంప్ ఈ తొలగింపు ఉత్తర్వుపై సంతకం చేశారు.దిగుమతులను పెంచడానికి కాఫీ పై సుంకాలను తగ్గిస్తామని వారిప్రారంభంలోనే ట్రంప్ పరోక్షంగా చెప్పారు.అమెరికాలో పశువు మంద బాగాతగ్గిపోయింది.దీనికారణంగా గొడ్డు మాంసం ధర బాగా పెరిగిపోయింది.దీని ప్రధాన ఎగుమతిదారు బ్రెజిల్ పై ట్రంప్ విధించిన సుంకాలు గొడ్డు మాంసం కొరతను తీవ్రతరం చేయడమే కాక.ధర పెరిగేలా చేసింది.అమెరికాలో ఉత్పత్తి చేయని వస్తువుల ధరలను తగ్గించే లక్ష్యంతో గురువారం అనేక లాటిన్ అమెరికన్ దేశాలతో ఒప్పందాలను ప్రకటించిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ ఈ సుంకాల ఉప సంహరణ ప్రకటించారు.



## వినియోగదారులకు గుడ్ న్యూస్ వన్ ప్లస్ 13 పై తగ్గింపు

**విజయవాడ,నవంబర్14:**ఒకవైపు కొత్త మోడల్ లాంచ్ అవ్వడానికి సిద్ధమవుతుండగా,మరోవైపు వన్‌ప్లస్ 13పై భారీధర తగ్గింపుతో వినియోగదారులుఆకర్షితులవుతున్నారు.మార్కెట్‌లో వచ్చిన తాజా తగ్గింపుతో ఈ ఫ్లాగ్‌షిప్ ఫోన్ దాదాపు రూ.10,000 చౌకైంది.15 త్వరలో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఈ ధర తగ్గింపు చేపట్టినట్లు తెలుస్తోంది.ధర తగ్గింపుకు కారణంవన్ ప్లస్ 15 నవంబర్13న మార్కెట్లోకి రావచ్చునిసమాచారం. దీనివల్ల13 పై ప్రత్యేక ఆఫర్లుప్రకటించారు.ప్రారంభంలో రెండు స్టోరేజ్ వేరియంట్‌లలో లాంచ్ అయిన ఈ మోడల్ 12+256 స్టోరేజ్ మరియు 16+512 స్టోరేజ్ ప్రారంభ ధర రూ.72,999. తాజా ఆఫర్లతో కనీసం రూ.9,000 తగ్గింపు లభిస్తోంది.అదనంగా రూ.1,500 బ్యాంకు డిస్కౌంట్ కూడా వర్తిస్తుంది.ఫోన్ ముఖ్య ఫీచర్లు 13పటిష్టమైన 8చిప్‌సెట్‌పై పనిచేస్తుంది.6.82 అంగుళాల 120 డిస్‌ప్లే మరింత స్పష్టతను అందిస్తుంది.గరిష్టంగా 16,512 స్టోరేజ్ వరకు ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి.దీర్ఘకాలం పనిచేసే 6000బ్యాటరీ,100జూ వైర్డ్,50జూ వైర్‌లెస్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్.ఫోటోగ్రఫీ కోసం 50 మెయిన్ వైడ్ యాంగిల్,50 అల్ట్రా వైడ్,50 టెలిఫోటోతో కూడిన ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్.సెల్ఫీ మరియు వీడియో కాల్స్ కోసం 32లీశ ఫ్రంట్ కెమెరా.నీరు,ధూళి నుండి రక్షణ కోసం68,69 రేటింగ్.ఆండ్రాయిడ్ 15 ఆధారిత 15 పై నడుస్తుంది.15 రాక ముందు 13పై లభిస్తున్న ఈభారీ డిస్కౌంట్ వినియోగదారులకు మంచి అవకాశమని చెప్పాలి.



# తేరే ఇష్క్ మే ట్రైలర్ వచేసింది

**బాలీవుడ్,నవంబర్15:**రాన్‌జానా,అత్రాంగి రే వంటి భావోద్వేగాలతో నిండిన బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్,హీరో ధనుష్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా సినిమా తేరే ఇష్క్ మే ఇప్పటికే ఈ సినిమా హైప్ క్రియేట్ చేసింది.ధనుష్‌కు బాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఈ కాంబినేషన్‌పై హైప్ ఉంది.ఈ చిత్రం హిందీతో పాటు తమిళం తెలుగులో ఈ నెల28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.ఈ నేపథ్యంలో,చిత్రబృందం తాజాగా ఈమూవీ ట్రైలర్‌ను విడుదల చేసింది.ట్రైలర్ లో హైలైట్స్ ఈ సినిమాలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా కనిపించబోతున్నాడు.కృతి సనన్ కథానాయికగా నటించబోతుండగా.ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.ఈ ట్రైలర్‌ను చూస్తుంటే.ధనుష్ ఇందులో ప్రేమలో మోసపోయిన వ్యక్తిగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది అయితే కృతి అతడిని అలా వదిలేయడానికి కారణం ఏంటి.చివరికి వీరిద్దరూ కలుస్తారా అనేది ఈ సినిమా కథ.ప్రకాశ్ రాజ్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతున్నాడు.ఈ సినిమాకు హిమాన్షు శర్మ,నీరజ్ యాదవ్ కథను




అందిస్తుండగా.ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నాడు.భుషణ్ కుమార్,కృష్ణ కుమార్,ఆనంద్ ఎల్ రాయ్,హిమాన్షు శర్మ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# అవిహితం మూవీ రివ్యూ!



**టాలీవుడ్,నవంబర్14:** సాధారణంగా మలయాళ సినిమా థ్రిల్లర్ కథలతో ఓటీటీలో హవా చూపుతుంటుంది. అయితే ఈసారి పూర్తిగా వేరే జోనర్‌లో బ్లాక్ కామెడీ డ్రామాగా అవిహితం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.అక్టోబర్ 10న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా,ఇప్పుడు అక్టోబర్ 14 నుంచి మలయాళం సహా పలు భాషల్లో జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సెన్నా హెగ్డే దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏం చెప్పాలనుకుంటుందో ఇప్పుడు చూద్దాం.కథ సారాంశం ప్రకాశ్ ఒక రాత్రి తన స్నేహితులతో పార్టీ చేసుకుని ఇంటికి వస్తుండగా,పొదల దగ్గర ఏదోకదలిక కనిపిస్తుంది.ఆసక్తితో వెళ్లి చూస్తే వినోద్ ఒక యువతిని రహస్యంగా కలుస్తున్నట్టు గుర్తిస్తాడు.ఆ అమ్మాయి ఎవరో మాత్రం చూడలేదు.వినోద్ పక్కింటి నిర్మల ఇల్లు ఉండటంతో,ఆ యువతి ఆమెగానే భావిస్తాడు.మరుసటి రోజు ఈ విషయం తన స్నేహితుడు వేణుకి చెబుతాడు.వేణుమొదటనమ్మలేకపోయినా,రాత్రివేళ ప్రకాశ్‌తో కలిసి ఆ ప్రదేశానికి వెళ్లి ఇదే దృశ్యం చూస్తాడు.దీంతో ఇద్దరూ ఆ యువతి నిర్మలేనని అనుమానిస్తారు. ఈ అనుమానాన్ని వేణు నిర్మల మరిది మురళికి చెబుతాడు. ఇప్పటికే తన అన్న ముకుందన్ అమాయకత్వంపై బాధపడుతున్న మురళి,ఈ విషయాన్ని వినోద్ కుటుంబంపై పాత విరోధంతో ముడిపెట్టి కోపంతో ఊగిపోతాడు.దీంతో అతను ఏ నిర్ణయం తీసుకుంటాడు? మరి ఆ అనుమానం నిజమేనా? అసలు నిజం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే సినిమా.విశ్లేషణ గ్రామీణ నేపథ్యం, అక్కడి ప్రజల మనస్తత్వం, వారి చిన్న చిన్న అవగాహన లోపాలు ఇవి అన్నింటినీ దృశ్యరూపంలో చూపిస్తూ దర్శకుడు కథను హాస్యంగా మలిచారు. గ్రామాల్లో ఉండే ఆతురత, ఇతరుల జీవితాలు తెలుసుకునే తపన, నిర్ధారణ లేకుండానే ఊహాగానాలు నమ్మించే పద్ధతులు ఆ జీవనశైలిలోని అసలు హాస్యాన్ని సినిమాలో చూపించారు.పాత్రలను సహజంగా, మనం రోజూ చూస్తున్న మనుషుల్లా తీర్చిదిద్దడం ఈ సినిమా ప్రధాన బలం.ఒక వార్తను పెద్దది చేసి చూపించడానికి ఉత్సాహపడే వ్యక్తులు,విన్న విన్నదే నిజమని నమ్మే మరికొందరు ఇలా పాత్రల మధ్య సాగే హాస్య రసభరిత ప్రస్థానం ప్రేక్షకులను కట్టిపడేస్తుంది.పాత్రల నటన టెక్నికల్ అంశాలు పాత్రలన్నీ గ్రామానికి చెందిన నిజమైన మనుషుల్లా కనిపించాయి.నటీనటులు సహజమైన హావభావాలతో కథనుమరింతనమ్మదగినదిగాతీర్చిదిద్దారు.హాస్య సన్నివేశాలు బాగా పనిచేశాయి. సినిమాటోగ్రఫీ, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, ఎడిటింగ్.ముగింపు అవిహితం ఒక గ్రామానికి చెందిన నిజమైన కథను మన ముందుంచినట్టుగా ఉంటుంది.పాత్రలు,వారి స్వభావాలు,పరిస్థితులు అన్నీ మనముందే జరుగుతున్నట్టుగాఅనిపిస్తాయి.బోర్‌కాకుండా,చిరునవ్వులు పూయించే బ్లాక్ కామెడీగా ఇది ప్రేక్షకులను అలరిస్తుంది.

# మెడ నొప్పితో మైదానం వీడిన గిల్



**కోల్‌కతా,నవంబర్15:**కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్న భారత్ వర్సెస్ సౌతాఫ్రికా తొలి టెస్ట్ మ్యాచ్ రెండో రోజు ఆటలో టీమిండియాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది.దూకుడుగా ఆడుతున్న ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ వికెట్ కోల్పోయిన కొద్దిసేపటికే,కెప్టెన్ శుభమన్ గిల్ బ్యాటింగ్ చేస్తుండగా మెడ నొప్పి కారణంగా రిటైర్డ్ హర్ట్ అయ్యి పెవిలియన్‌కు వెళ్లారు. దీంతో భారత్ బ్యాటింగ్‌పై ఒత్తిడి పెరిగింది.మెడ నొప్పి కారణంగా రిటైర్డ్ హర్ట్‌అయితే శుభ్‌మన్ గిల్‌కు నిద్రలో మెడ పట్టేసినట్లు తెలుస్తుంది.!అయినా జట్టు కోసం అతను బ్యాటింగ్ చేసేందుకు ప్రయత్నించాడు.కానీ తన వల్ల కాకపోవడంతో రిటైర్డ్ హర్ట్‌గా బరిలోకి దిగాడు.మెడ నొప్పి కాస్త తగ్గిన తర్వాత శుభ్‌మన్ గిల్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగే ఛాన్స్ ఉంది. శుభ్‌మన్ గిల్ వెనుదిరగడంతో రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చాడు.రెండో రోజు భోజన విరామానికి భారత్ 45 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది.క్రీజులో రవీంద్ర జడేజా (11),ధ్రువ్ జురెల్(05)ఉన్నారు.అంతకుముందు ఓపెనర్ కేఎల్ రాహుల్(39) అర్ధశతకానికి 11 పరుగుల దూరంలో ఔట్ కాగా,మూడో స్థానంలో వచ్చిన వాషింగ్టన్ సుందర్ 29 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు.అలాగే రిషభ్ పంత్ 27 రన్స్ చేసి ఔటయ్యాడు.ఈ మ్యాచ్‌లో తొలిరోజు భారత బౌలర్లు పూర్తిఆధిపత్యం ప్రదర్శించారు.పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐదువికెట్లతో చెలరేగడంతో దక్షిణాఫ్రికా తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 159 పరుగులకే కుప్పకూలింది.

# విశాఖలో గోమాంసం నిల్వలపై పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు

**కన్నడ,నవంబర్ 13:**విశాఖపట్నంలో భారీగా అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కఠినంగా స్పందించారు.ఈ దందాకు సంబంధించిన ముఠాల అసలు మూలాలను వెంటనే గుర్తించాలంటూ పోలీసు అధికారులకు స్పష్టం చేశారు. కేసులో ఎంతటి వ్యక్తులు ఉండినా క్షమించబోమని,చట్టపరమైన చర్యలు తప్పవని పవన్ హెచ్చరించారు.విషయం బయటపడిన వెంటనే ఆయన స్వయంగా పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి మొత్తం వివరాలను అడిగి తెలుసుకున్నారు.1.89 లక్షల కిలోల గోమాంసం స్వాధీనం డీఆర్‌ఐ అధికారులు మిత్రా కోల్డ్ స్టోరేజీపై దాడి నిర్వహించి 1.89 లక్షల కిలోల గోమాంసాన్ని స్వాధీనం చేసుకుని కేసును పోలీసులకు అప్పగించారు.కోల్డ్ స్టోరేజ్ నిర్వహకులను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు పోలీస్ కమిషనర్ పవన్ కల్యాణ్‌కు తెలిపారు. మాంసం ఎక్కడి నుంచి తెచ్చారు,ఎక్కడికి తరలించాలనుకున్నారు, అనుమతుల్లో ఎలాంటి లోపాలు ఉన్నాయో అన్న కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. తప్పిదం చేసిన వారిపై



కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.పవన్ కల్యాణ్ మాట్లాడుతూ,అక్రమ గోవధ,గోమాంసం సరఫరా లేదా ఎగుమతులను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు.తన దృష్టికి వచ్చిన తర్వాత పిఠాపురంలో ఉన్న అక్రమ వధశాలను గతంలో మూసివేయించిన ఉదాహరణను గుర్తుచేశారు.గోవధ నిషేధానికి ఎన్డీయే ప్రభుత్వం ఎంత కట్టుదిట్టంగా పనిచేస్తుందో ఈ ఘటన మరోసారి నిరూపిస్తుందని పేర్కొన్నారు.

# విమాన ప్రమాదంలో మృతురాలి కుటుంబానికి 317 కోట్లు



**ముంబై,నవంబర్14:**2019లో జరిగిన దుర్ఘటనకు సంబంధించిన కీలక తీర్పు వెలువడింది.ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్ 737 విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భారతీయ మహిళ శిఖా గార్గ్ కుటుంబానికి 35.85 మిలియన్ డాలర్లు (సుమారు 317 కోట్లు) పరిహారం చెల్లించాలంటూ చికాగో ఫెడరల్ కోర్టు ఆదేశించింది. దాదాపు ఆరు సంవత్సరాల పాటు సాగిన న్యాయ పోరాటానికి ఇది పెద్ద విజయంగా భావిస్తున్నారు.ఐక్యరాజ్యసమితిలో కన్సల్టెంట్‌గా పనిచేస్తూ శిఖా గార్గ్ ఐక్యరాజ్యసమితిలో కన్సల్టెంట్‌గా పనిచేస్తూ, యూఎన్ ఎన్విరాన్‌మెంట్ అసెంబ్లీకి హాజరయ్యేందుకు నైరోబీ వెళ్తుండగా 2019 మార్చిలో జరిగిన ఈ ప్రమాదంలో మరణించారు. అడిస్ అబాబా బోల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొద్ది సేపటికే విమానం కూలిపోవడంతో ఆమెతో సహా 150 మందికి పైగా ప్రయాణికులు మృతిచెందారు.ఈ ఘటనకు ఐదు నెలల కిందటే ఇండోనేషియాలో మరో బోయింగ్ 737 ప్రమాదం సంభవించింది.ఆ రెండు ప్రమాదాల్లో కలిపి 340మంది ప్రాణాలు కోల్పోవడంతో సంస్థపైప్రపంచవ్యాప్తంగా కేసులునమోదయ్యాయి. విమానం మోడల్ డిజైన్‌లో లోపాలు ఉండటమే ప్రమాదాలకు కారణమని పలువురు బాధిత కుటుంబాలు ఆరోపించాయి.ప్రయాణికుల భద్రతపై సంస్థ నిర్లక్ష్యం చూపిందంటూ శిఖా కుటుంబం కూడా కోర్టులో దావా వేసింది.శిఖా గార్గ్ కుటుంబానికి నష్టపరిహారంతో పాటు చివరకు,శిఖా గార్గ్ కుటుంబానికి నష్టపరిహారంతో పాటు న్యాయవ్యయాలు కలిపి భారీ మొత్తాన్ని చెల్లించాలని అమెరికా ఫెడరల్ జ్యూరీ తీర్పు చెప్పింది. ఈ ఘటనల తర్వాత ప్రపంచంలోని అన్ని 737 విమానాల సర్వీసులను నిలిపివేసి, 2020 డిసెంబర్‌లో మళ్లీ కార్యకలాపాలను పునరుద్ధరించారు.ఇదిలా ఉండగా,ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్ నుంచి యూకేకు బయలుదేరిన బోయింగ్ 787 విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే కూలిన విషాదం చోటుచేసుకుంది.ఆ ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోగా,ఒక్క ప్రయాణికుడు మాత్రమే బ్రతికాడు.విమానం ఒక మెడికల్ కాలేజీ భవనంపై పడ్డ కారణంగా నేలపై ఉన్న మరో 19 మంది కూడా ప్రాణాలు కోల్పోయారు.




# 75 మిలియన్ వ్యూస్.యూట్యూబ్ ట్రెండింగ్‌లో నెంబర్ వన్

**టాలీవుడ్,నవంబర్15:**గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం పెద్ది నుంచి విడుదలైన చికిరి చికిరి పాట ప్రస్తుతం యూట్యూబ్‌లో రికార్డుల పంట పండిస్తోంది. విడుదలైన వెంటనే ప్రేక్షకులను ముగ్ధులను ఈ మెలోడీ తాజాగా 75 మిలియన్లకు పైగా వ్యూస్,1.44 మిలియన్లకు పైగా లైక్స్ అందుకొని ఘన విజయాన్ని నమోదు చేసింది.యూట్యూబ్ మ్యూజిక్ ట్రెండింగ్‌లో ఇప్పటికీ నంబర్ వన్ స్థానం దక్కించుకోవడం విశేషం.ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ అందమైన పాటకు ప్రముఖ గాయకుడు మోహిత్ చౌహాన్ తన మధురమైన వాయిస్‌తో కొత్త ప్రాణం పోశారు.బాలాజీ రాసిన సాహిత్యం సంగీతానికే ప్రత్యేకమైన వెలుగు జతచేసింది. ఈ పాట క్రేజ్‌తో సినిమా మీద అంచనాలు మరింతపెరిగాయి.తారాగణం–టెక్నికల్ టీమ్ హైలైట్స్ రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించగా,కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్,జగపతి బాబు,దివ్యేందు శర్మ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్,సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు.సినిమాటోగ్రఫీ:రత్నవేలు ఎడిటింగ్: నవీన్ నూలి పెద్ది చిత్రాన్ని 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# కోల్‌కతా టెస్టులో.. భారత్ ఆలౌట్



**కోల్‌కతా,నవంబర్15:** కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా మధ్య తొలి టెస్ట్ జరుగుతోంది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 189 పరుగులకు ఆలౌట్ అయింది. 30 పరుగుల ఆధిక్యంలో ఉంది.నిన్న,దక్షిణాఫ్రికా తన తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులు చేసింది.తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 9 వికెట్లకు 189 పరుగులు చేసింది.కేవలం మూడు బంతులు ఆడి ఈ మ్యాచ్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ గాయం కారణంగా కేవలం మూడు బంతులు ఆడి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.ఆ తర్వాత అతను మళ్లీ బ్యాటింగ్‌కు రాలేదు.భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ (39),వాషింగ్టన్ సుందర్ (29),రిషభ్ పంత్ (27),రవీంద్ర జడేజా (27) మంచి ఆరంభాలు అందుకున్నప్పటికీ,వాటిని భారీ స్కోర్లుగా మలచడంలో విఫలమయ్యారు.అంతకుముందు తొలి రోజు ఆటలో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లతో చెలరేగడంతో దక్షిణాఫ్రికా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 159 పరుగులకే కుప్పకూలింది.బౌలర్లు అందించిన పటిష్ఠమైన పునాదిని బ్యాటర్లు నిలబెట్టలేకపోవడంతో భారత్ స్వల్ప ఆధిక్యంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

# సి.ఎస్.కె కెప్టెన్‌గా సంజూ?



**చెన్నై,నవంబర్15:**గత సీజన్ వరకు రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా చేసిన సంజూ శాంసన్ వచ్చే సీజన్ నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆడనున్నాడు.ప్రస్తుతం ఉన్న 18 కోట్ల ధరకే అతను జట్టు మారాడు.ఐపీఎల్‌లో సుమారు 177 మ్యాచ్‌లు ఆడాడు సంజూ.2013లో అతను ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు.2016,2017 సీజన్లలో మాత్రం అతను ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడాడు.ధోనీ తర్వాత జట్టు పగ్గాలు ఎవరికన్న ప్రశ్నఇకపోతే,చెన్నై సూపర్ కింగ్స్‌లోకి సంజూ శాంసన్ రావడంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు.ధోనీ తర్వాత జట్టు పగ్గాలు ఎవరికన్న ప్రశ్నకు సమాధానంగానే సంజూను జట్టులోకి తీసుకున్నారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.ధోనీ నుంచి రుతురాజ్ కు ఆ బాధ్యతలిచ్చారు.మళ్లీ కెప్టెన్ చేశారు.అయితే ఈ సమస్యకు సంజూనే శాశ్వత పరిష్కారమని విశ్లేషకులూ భావిస్తున్నారు.అటు జట్టు భవిష్యత్తు కోసం జడేజానూ దిళీరీ త్యాగం చేసిందంటున్నారు..

# గ్రాండ్ విటారా కార్లు వెనక్కి పిలిపంచిన మారుతీ సుజుకీ

**న్యూఢిల్లీ,నవంబర్ 15:** దేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థగా పేరుగాంచిన మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ తమ ప్రసిద్ధ గ్రాండ్ విటారా గురించి కీలక ప్రకటన చేసింది.ఫ్యూయల్ లెవెల్ ఇండికేటర్‌లో లోపం కారణంగా 39,506 గ్రాండ్ విటారా యూనిట్లను రీకాల్ చేస్తున్నట్లు వెల్లడించింది.2024 డిసెంబర్ 9 నుంచి 2025 ఏప్రిల్ 29 మధ్య తయారైన వాహనాల్లో ఈ సమస్యను గుర్తించినట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది.రీకాల్ ఎందుకు?ఈ వాహనాల్లోని ఫ్యూయల్ లెవెల్ ఇండికేటర్, వార్నింగ్ లైట్ ఇంధన స్థాయిని సరిగ్గా చూపించకపోవచ్చని తెలిపింది. సమస్య ఉన్న స్పీడోమీటర్ అసెంబ్లీని ఉచితంగా తనిఖీ చేసి,అవసరమైతే మార్చి ఇస్తామని స్పష్టం చేసింది.ప్రభావిత వాహన యజమానులను మారుతి అధీకృత డీలర్ వర్క్‌షాప్‌లు సంప్రదిస్తాయని కంపెనీ వివరించింది.

